# ఎంటెక్ కోర్సుల్లో స్పాట్ ప్రవేశాలు నేడు

**కూకట్‌పల్లి, న్యూస్‌టుడే:** ఎంటెక్ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి సోమవారం స్పాట్ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో స్పాట్ ప్రవేశాలు ప్రారంభమవుతాయన్నారు. జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌తో పాటు సుల్తాన్‌పూర్, జగిత్యాల కళాశాలల్లో ఖాళీ సీట్లు ఉండగా. మొదటిరోజు మొత్తం ఏడు సీట్లు భర్తీ అయ్యాయి. ఇందులో జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో 6, సుల్తాన్‌పూర్‌లో 1 సీటులో విద్యార్థులు ప్రవేశాలు తీసుకున్న విషయం తెలిసిందే. మిగిలిన సీట్ల భర్తీకి ఈ కార్యక్రమం జరుగుతుందని బాలునాయక్ చెప్పారు.